పనిలేని పార్వతి

శ్రీ యం. శేషాచలపతి

"ఏమమ్మా! పార్వతీ! ఏం జేస్తున్నావ్" అంటూ ప్రవేశించాడు పిచ్చయ్య.

"కూర్చోండి బాబాయ్" అంది కాఫీ డికాషను తీస్తున్న పార్వతి.

"ఎప్పుడూ ఏదో ఒక పని జేస్తుంటావ్; కాస్త తీరిగ్గా కూర్చోవేం తల్లీ!" అన్నాడు పిచ్చయ్య కళ్ళజోడు తీస్తూ.

"ఏం పనుంది బాబాయ్. మావి రెండు పొట్టలు. పొద్దున్నే లేచి, కాఫీకి కాసిని నీళ్ళు పెట్టి, ఒక సోలెడు బియ్యం పెడితే మళ్ళీ రాత్రికేగా. ఎప్పుడన్నా అనుకొంటే సాయంత్రంపూట నేనే వూసుబోక కాసిని కాఫీ త్రాగుతాను. అంతే గదూ!" అంది పార్వతి.

"మీవి రెండు పొట్టలు. ఆయన నెలకో నూటయాభయ్ రూపాయలు తెస్తాడు. లక్షణంగా గడిచిపోతుంది. దిగులు,విచారంలేని సంసారం" అన్నాడు పిచ్చయ్య.

"ఉండు. కాసిని కాఫీ త్రాగుదుగాని" అని కాఫీ తెచ్చిపెట్టింది.

"మీరు దిగులూ విచారంలేని సంసారం అన్నారుగదూ బాబాయ్, కాని నేను తెలిసో, తెలియకో ఒకటి చెబుతున్నాను. దిగులూ, విచారం లేనివాళ్ళు యీ ప్రపంచంలో ఎవరన్నా వున్నారా అని నా అనుమానం. అయితే ప్రతివాళ్లు మీరన్నట్టుగానే అంటుంటారు."

ఈ మాటలకు ఏభయ్యేండ్ల వయస్సుగల



పిచ్చయ్యకు ఆశ్చర్యం వేసింది. "అయితే నీకేం లోటు పార్వతీ" అన్నాడు.

"బాబాయ్! మీరిటువంటి ప్రశ్న వేస్తారని నాకు తెలుసు. అయితే సమాధానం కూడా సులభంగానే తెలుసుకోవచ్చు" అన్నది పార్వతి.

పార్వతి వున్న కుటుంబంలో పుట్టింది. కొద్దో గొప్పో ఇంగ్లీషుకూడా చదివింది. ఆమె చదువుకున్నవానినే పెండ్లి జేసుకొంది. వయసుకూడా పెద్దకాదు. ఒక పాతికేండ్లుంటయి భర్తకి. రైల్వే ఆఫీసులో నెలకో నూట యాభయ్ రూపాయలు సంపాదిస్తాడు. ప్రొద్దున లేచి ఒక సోలెడు బియ్యం పెడితే యిద్దరికీ సరిపోతుంది. అత్తమామలుగాని, ఆడబిడ్డలుగాని లేకపోబట్టి, వారి ఆలనాపాలనా లేదు. ఆమె, నడుం విరుచుకోవాల్సినంత కష్టం గూడా లేదు. అయితే పిల్లలు మాత్రం లేరు.

"అయితే పిల్లలు లేరనేగా! పిల్లలున్న వాళ్ళ కష్టసుఖాలు నీకు తెలియనివేమున్నాయి" అన్నాడు పిచ్చయ్య తన జీవితంలోని అనుభవాన్ని ఏకరువు పెడుతున్నట్లుగా.

"మీరు పొరబాటు పడుతున్నారు బాబాయ్! నాకసలా దిగులు లేనేలేదు. అనేకమంది పిల్లలున్న సంసారాల్ని చూచాను. ఆ పిల్లలవల్ల వచ్చే ఆనందం కన్నా దుఃఖమే ఎక్కువనే విషయం నాకు తెలుసు. ఆ పిల్లా జెల్లాతో పడేపాట్లకన్నా యీ రెండు ప్రాణాలు యీరకంగా కడదేరితే చాలు" అన్నది పార్వతి. ఆమె మనస్సులోని అభిప్రాయం పిచ్చయ్యకు అయోమయంగా వుంది. సామాన్యంగా ప్రతి స్త్రీ తల్లిగా కావాలని కోరకుండా వుండదు. కాని యింత చిన్న వయసులోని పార్వతి పిల్లలవల్ల కష్టసుఖాలు కాచివడబోసినట్లుగా చెబుతుంటే ఆయనకు మతిపోయినట్లయింది. బహుశా ఆమె కేదన్నా చెప్పరాని మనోవ్యాధేమన్నా వుందేమోనని అభిప్రాయపడ్డాడు.

"నాకు తెలిసినంతవరకు మా అల్లుడు చాలమంచివాడు" అన్నాడు పిచ్చయ్య.

"ఆయన చాలమంచివాడే బాబాయ్, ఆయన విషయంలో అనుకోవాల్సిందేమీ లేదు. మేం యిద్దరం, ప్రొద్దున్నే వండడం. ఆయన్ని, ఆఫీసుకు పంపడం. ఖర్చు లేదు. పని లేదు. పాటా లేదు. ఏం తోచదు. కూర్చొని కొంచెంసేపు చదువుకొంటాను. తర్వాత మళ్ళీ పనే వుండదు. ఏదో, ఏమిటో ఆలోచిస్తుంటాను.

ఒకళ్ళు కూటికి లేక పస్తులుపడుకోవడం, ఒకళ్ళు తిన్నంత తిని పారవేయడం. ఒకళ్లు మట్టసంగా గడపడం ఏడ్చే యిల్లాలొకతే. నవ్వే ఆబిడ ఒకతె. ఇవన్నీ ఆలోచిస్తుంటే మతిపోయినట్లుంటుంది. మనస్సుకు శాంతనేదే వుండదు. ఎప్పుడూ ఏదో విచారంగా వుంటుంది. ఎంతవున్నా ఎంత సుఖంగావున్నా ఏదో విచారం ఒక

ఒక లక్షాధికారి యింట్లో ఇద్దరు దొంగలు పడి ఒక డబ్బుపెట్టె దొంగిలించి పారిపోతున్నారు. వారిలో ఒకడు :- "అరేయ్. ఇక్కడెక్కడైనా ఆగి డబ్బు ఎంతుందో లెక్క పెడదామా?" రెండోవాడు :- ఇప్పుడెందుకురా? రేపు పొద్దున పేపర్లో చూద్దాంలే.

*　　*　　*

"మీ ఆయనా నువ్వూ ఎప్పుడూ కీచులాడుకున్నట్టే ఉండరమ్మా. ఎంత అన్యోన్యం!"

"అవును. ఆయన దారి ఆయనదీ, ఆయన దారే నాదీనీ."

విధంగా పీడిస్తుంది, ఏదో చెప్పలేను. నేను యిదంతా ఏం పనిలేకపోవడంవల్ల నేమోనని ఆలోచిస్తుంటాను. బహుశా సోమరితనం లేకపోతే యీ దిగులు వుండదేమో!" అన్నది పార్వతి.

పిచ్చయ్యకు పార్వతి పిచ్చిమాటలు వినేటప్పటికి నవ్వువచ్చింది. అమాయకత్వంలోని ఆలోచనలని పిచ్చయ్య అనుకొన్నాడు. కాని పిచ్చయ్య మాత్రం ప్రతివారికీ ఏదో ఒక లోటుంటుందనీ, అదే విచారంగా పీడిస్తుందనీ అనుకొన్నాడు.

నాలుగుసంవత్సరాలు గడిచినయ్. ఈ నాలుగుసంవత్సరాలలో అనేక మార్పులు జరిగినయ్ పార్వతి జీవితంలో. ఈనాటి పార్వతికీ, ఆనాటి పార్వతికీ పోలిక ఎక్కడా లేదు. ఆమె భర్త రైల్వేకేసులో 'సస్పెండ్' అయ్యాడు. భర్త సంపాదన పోయింది. పూర్వం దాచిందేమన్నా వున్నదంటే, నగలు పడిపోవడంవలన అప్పులవాళ్లు ఎగవేసే స్థితికి వచ్చారు. ఇప్పుడు యిద్దరిపొట్టలు జరగడమే కష్టమైంది. భర్త ట్యూషనులు చిన్నచిన్నగా ప్రారంభించాడు. ఆ వచ్చే డబ్బుతో యిద్దరకూ పొట్టగడిచే ఆశ కూడా లేదు. పార్వతి కుట్టుమిషను ప్రారంభించింది. ఈవిధంగా ఆమె జీవితం మారిపోయింది. ఆమె శ్రమపడందే పొట్టగడిచేదే కష్టమైంది.

ఒకనాడు పార్వతి మిషను కుడుతున్నది. ఆనాడు పిచ్చయ్య వూరినుంచివచ్చి పార్వతిని చూడటానికి వచ్చాడు.

"అమ్మా పార్వతీ!"

"రండి బాబాయ్"

పిచ్చయ్య లోపలికొచ్చి మంచంమీద కూర్చున్నాడు. నలుమూలలా పరిశీలించాడు. పూర్వం వున్న ఆడంబరం లేదు. ఒకమూల చిన్న నులకమంచం. దండెంమీద రెండు మాసిన చీరెలు. చినిగిన చొక్కాలు. ప్రక్కన కుట్టు మిషను. మిషనుమీద పార్వతి. పార్వతి ముఖంలో పూర్వంవున్న కళాకాంతులు లేవు. పేదరికం వుట్టిపడుతున్నది. ఇదంతా చూచేటప్పటికి పిచ్చయ్యకు కనుగొలకులలో నీళ్ళు తిరిగినయ్.

"ఓడలు బండ్లవుతుంటయ్. బండ్లు ఓడలవుతుంటయి. కాని దానికోసం విచారపడవలసిన అవసరం లేదు." అన్నాడు పిచ్చయ్య జాలిగొంతుతో. పార్వతి పరధ్యానంలో వున్నట్టుగా వుంది. మళ్ళీ పిచ్చయ్యే "పార్వతీ! ఆనాడు ఎప్పుడూ కూర్చోడంవలన, ఏం తోచక విచారంగా వుంటున్నదని అన్నావు"

పార్వతి వుక్కిరిబిక్కిరై "అవును" అన్నది.

"ఈ కాయకష్టంవలన సోమరితనం పోయిందిగదూ" అని ప్రశ్నించాడు పార్వతిని.

"అవును" అన్నది పార్వతి.

"ఆనాటివలె విచారాలు లేవా?"

పార్వతి తడిగొంతుతో "ఆనాటి పార్వతిని గాను" అంది.

విచారంతో మిళితమైన ఆమె గొంతు మిషను బరబర శబ్దంతో కలిసిపోయి ఆ గదంతా ఆక్రమించింది. ★

వైబ్రో
గర్భాశయ రోగనివారిణి

సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సత్సంతానమును కలుగజేయుటలో మా వైబ్రో మిక్కిలి ఘనతవహించినది. అన్ని షాపులలో దొరకును.

రు 2-8-0

KL
కృష్ణా లేబరేటరి
★ బెజవాడ ★

నపుంసకతైలం

అంగ నరములు బలహీనతచెంది చిన్నదైన, తిర్గి యధాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది.

1సీసా రూ.10/కల్డార్ వి.పి.రూ 1-0-0.
ఆర్డరుతో రు 1/- పంపవలెను.

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్
మలకపేట బిల్డింగ్స్,
హైదాబాద్, దక్కన్.

ఒక గంటలో యౌవ్వనము
కామ స్తంభన

ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది. విరాశచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును. రు. 2-8-0

మదన మంజరి ఫార్మసీ

184, చైనా బజారురోడ్డు, మద్రాసు.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు పార్కు రోడ్డు, రాజమండ్రి — ఈశ్వరదాస్ & కో: మెయిన్ రోడ్డు. నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ.